క్లుప్తంగా

జోరందుకున్న వరి కోతలు



నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండలంలో వరి కోతలు జోరందుకున్నాయి. అంకోల్, హాజీపూర్, సంగం, నస్రుల్లాబాద్, నెమ్లి గ్రామాల్లో యంత్రాలతో వరి కోతలు నిర్వహిస్తున్నారు. అకాల వర్షాలకు ధాన్యం దెబ్బతిని నష్టం జరుగుతుందన్న ఆందోళనతో రైతులను పంటను దళారులకు విక్రయిస్తున్నారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రతి ఇంటికి చేర్చాలి



బాన్సువాడ రూరల్: బీఆర్ఎస్ పార్టీ ఇటీవల ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను ఇంటింటికీ తిరిగి వివరించాలని పార్టీ నాయకులు పిట్ల శ్రీధర్, కార్యకర్తలకు సూచించారు. మండలంలోని కొయ్యగుట్టకాలనీ, కొయ్యగుట్టతండాలోని ముఖ్యనాయకులతో మంగళవారం ఆయన బూత్‌స్థాయి సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. నాయకులు పిట్ల భీమయ్య, హకీమ్ పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల సత్తా చూపిస్తాం



భిక్కనూరు: అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్‌లకు టికెట్లు కేటాయించని రాజకీయ పార్టీలకు తమ సత్త చూపిస్తామని ముదిరాజ్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నీలం నాగరాజు అన్నారు. మండలంలోని కంచర్లలో మంగళవారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ ముదిరాజ్‌లపై చిన్నచూపు చూస్తోందని విమర్శించారు. కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌పై ప్రతి గ్రామం నుంచి నలుగురు ముదిరాజ్‌లను పోటీకి నిలబెట్టి ఆయన ఓటమికి కృషిచేస్తామన్నారు. నాయకులు నీరడి ఆంజనేయులు, రాంచంద్రం, చంద్రయ్య, మహేందర్, ఎల్లం, మల్లేషం పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



మాచారెడ్డి: మండలంలోని ఎల్లంపేట ఒడ్డెగూడానికి చెందిన పలువురు నాయకులు మంగళవారం బీజేపీలో చేరారు. బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకట రమణారెడ్డి వారికి కాషాయ కండువాలను కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వెంకట రమణారెడ్డి మాట్లాడారు. నియోజకవర్గంలో కుల, మతాలకు అతీతంగా బీజేపీకి ప్రజలు అండగా నిలుస్తురన్నారు. కామారెడ్డిలో కాషాయ జెండానే రెపరెప లాడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నాయకులు పొన్నాల వెంకట్‌రెడ్డి, నర్సింహచారి, సురేష్, పరశురాములు, బాల్‌నర్సు తదితరులు ఉన్నారు.

డీఎస్పీలోకి పలువురు..



కామారెడ్డి టౌన్: పట్టణంలోని వివిధ పార్టీల నాయకులు మంగళవారం ధర్మసమాజ్ పార్టీ(డీఎస్పీ)లో చేరారు. పార్టీ జిల్లా ఇన్‌చార్జి సుమన్ వారికి డీఎస్పీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు చాకలి రాజయ్య, భూమయ్య, లక్ష్మణ్, అరవింద్, బోలేశ్వర్, బాబు, సాయి, శేకర్ తదితరులు ఉన్నారు

స్పీకర్‌కు మద్దతుగా తీర్మానం



బాన్సువాడ రూరల్: రాబోయే ఎన్నికల్లో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి మద్దతు తెలుపుతూ బీర్కూర్ మండలం బైరాపూర్ గ్రామానికి చెందిన దళితులు తీర్మానం చేశారు. ఈమేరకు మంగళవారం వారు బాన్సువాడలోని స్పీకర్ నివాసానికి తరలివచ్చి మద్దతు ప్రకటించారు. స్పీకర్ పోచారం ఇంటి ముందు మహిళలు బతుకమ్మ పాటలకు ఆడిపాడారు. నాయకులు ద్రోణవల్లి సతీష్, జెడ్పీటీసీ స్వరూప, గ్రామస్తులు పాల్గొన్నారు. .

దుర్గమ్మకు ప్రత్యేక పూజలు



రాంపూర్‌తండాలో కొలువుదీరిన అమ్మవారు



ఎల్లారెడ్డిలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో దీపోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

సాక్షి నెట్‌వర్క్, కామారెడ్డి: జిల్లావ్యాప్తంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారిని శాకంబరి దేవిగా, అన్నపూర్ణదేవిగా భక్తులు అలంకరించారు. ఆయా గ్రామాలు, మండలాల్లోని దుర్గామాత మండపాలు, ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. పలు దేవి మండపాల వద్ద నిర్వాహకులు అన్నదానాలు, భజన సంకీర్తలు ఏర్పాటు చేశారు. రాత్రివేళ దీపోత్సవం, దాండియా వంటి కార్యక్రమాలు నిర్వహించారు. బాన్సువాడలోని కనక దుర్గాదేవి ఆలయంలో సుదర్శణ దండి కాశీ స్వామీజీ భాస్కరశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాతలు గొల్ల రేణుక బాగన్న యాదవ్ ఆధ్వర్యంలో స్వాములకు అన్నదానం నిర్వహించారు. అనంతరం స్వామీజీ మాట్లాడుతూ.. భవానీ దీక్ష తీసుకున్న స్వాములు అత్యంత నియమనిష్ఠలతో ఉండాలని సూచించారు. భవాని స్వాములు ధర్మ పరిరక్షణకు పాటుపడాలన్నారు. అన్నదాతలను జ్ఞాపిక శాలువతో సన్మానించారు.



సదాశివనగర్‌లో భజనలు చేస్తున్న భక్తులు



కాకతీయనగర్‌లో కుంకుమ పూజలు నిర్వహిస్తున్న మహిళలు..



కొమలంచ గ్రామంలో..



దేవునిపల్లిలో..



తాడ్వాయి మండల కేంద్రంలో..



కామారెడ్డి పట్టణంలో..



రాజంపేటలో యజ్ఞం నిర్వహిస్తున్న భక్తులు



ఎల్లారెడ్డి పట్టణంలో..



నస్రుల్లాబాద్‌లో..



బాన్సువాడలో మాట్లాడుతున్న స్వామీజీ భాస్కర శర్మ



నస్రుల్లాబాద్‌లో అన్నదానంలో పాల్గొన్న భక్తులు..



అక్కంపల్లిలో శాకంబరిదేవి అలంకరణలో అమ్మవారు..



భిక్కనూరులో అమ్మవారికి చప్పన్ భోగ్ నైవేద్యం

బీఎల్ఎఫ్ నేతలపై అక్రమ కేసులను ఎత్తివేయాలి

కామారెడ్డి టౌన్: బహుజన లెఫ్ట్ ఫ్రంట్(బీఎల్ఎఫ్) నాయకులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని పార్టీ కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి సిరిగాద సిద్ధిరాములు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డిలో అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూంలు ఇవ్వాలని కోరుతూ అనేక ఉద్యమాలు చేసిన నాయకులు ఆంజనేయులు, వడ్ల సాయికృష్ణపై పోలీసులు అక్రమ కేసులు నమోదు చేశారని తెలిపారు. కేసులు ఎత్తివేయకుంటే ఉద్యమాలు చేస్తామని,



మాట్లాడుతున్న బీఎల్ఎఫ్ నాయకులు

ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. నాయకులు గురుమూర్తి, గంగమణి, కృష్ణమ్మ ఉన్నారు.

క్రీడాకారిణికి అభినందన



బాన్సువాడ రూరల్: మండలానికి చెందిని క్రీడాకారిణి బండారి పూజిత జాతీయ సెపక్‌తక్రా సీనియర్ పోటీలకు ఎంపికైంది. త్వరలో గోవాలో జరుగనున్న పోటీలకు ఆమె వెళ్లనుంది. ఈసందర్భంగా మంగళవారం ఆమెను పలువురు క్రీడాకారులు, నాయకులు అభినందించి, ఆర్థికసాయం అందజేశారు. నాయకులు ఉప్పరి లింగం, పత్తి శ్రీకాంత్, శివ, సుధాకర్, కాశీనాథ్, సాయిలు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఎల్లారెడ్డి ఏజీపీగా శ్రీనివాస్



ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్(ఏజీపీగా) నామ శ్రీనివాస్‌ను నియమిస్తు ఈనెల 7న ప్రభుత్వ న్యాయశాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు మంగళవారం ఆయన తెలిపారు. శ్రీనివాస్ మూడేళ్ల పాటు పదవిలో కొనసాగుతారు. ఏజీపీని మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి హారిక, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్, పీపీ వీరన్న, న్యాయవాదులు అభినందించారు.

బతుకమ్మ పండుగ ఏర్పాట్ల పరిశీలన



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డిలో బతుకమ్మ పండుగ కోసం చేస్తున్న ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ మంగళవారం పరిశీలించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెద్ద చెరువు వద్ద లైటింగ్, బతుకమ్మ ఆట ఆడేందుకు స్థలాన్ని చదును చేయించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.

మంత్రి ప్రశాంత్‌రెడ్డికి పరామర్శ

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): మంత్రి ప్రశాంత్‌రెడ్డి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో మంగళవారం ప్రశాంత్‌రెడ్డిని మాజీ మంత్రి నేరేళ్ల ఆంజనేయులు, జెడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు మంగళవారం వేర్వేరుగా పరామర్శించారు. ప్రశాంత్‌రెడ్డి తల్లి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ రాజ్‌దాస్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రఘు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సమావేశానికి సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

లింగంపేటలో..

లింగంపేట(ఎల్లారెడ్డి): మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షురాలు గరీబున్నిసాబేగం అధ్యక్షతన ఐకేపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు సకాలంలో సభకు హాజరుకావాలన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని ఎర్రారం గ్రామానికి చెందిన బేస్త రమేష్ ఈ నెల 15న తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు ఫోన్‌ను ట్రేస్ చేసి, రమేష్‌కు అప్పగించారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్‌కే డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేశారు. తెయూ ప్రొఫెసర్ సంపత్‌కుమార్, ప్రొఫెసర్ రవీందర్‌రెడ్డి, కరస్పాండెంట్ జైపాల్‌రెడ్డి, చైర్మన్ భాస్కరరావు, ప్రిన్సిపాల్ దత్తాద్రి, మధుసూదన్‌రెడ్డి, డీస్ అకాడమిక్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

నీళ్ల కోసం అన్నాసాగర్ తండావాసుల ధర్నా



అన్నాసాగర్ తండా వద్ద రోడ్డుపై ధర్నా నిర్వహిస్తున్న ప్రజలు

ఎల్లారెడ్డి: మండలంలోని అన్నాసాగర్ తండాలో మహిళలు మంగళవారం మంచి నీటి కోసం ఖాళీ బిందెలతో ఎల్లారెడ్డి- బాన్సువాడ ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. కొన్ని రోజుల నుంచి తాగు నీరు రాకపోవడంతో తండాలో ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తండాలో నెలకొన్న తాగునీటి సమస్యను తీర్చాలని వారు కోరారు.

'జుక్కల్ టికెట్ గంగారామ్‌కే ఇవ్వాలి'



పెద్దకొడప్‌గల్‌లో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు..



మద్నూర్ మండల కేంద్రంలో..

పెద్దకొడప్‌గల్(జుక్కల్): జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ ప్రజా సేవ చేసే నాయకుడు మాజీ ఎమ్మెల్యే సౌదగర్ గంగారామ్‌కే ఇవ్వాలని మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్రోల మారుతి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే గంగారామ్ ప్రజలకు అందుబాటులో ఉంటూ, సుమారు 45 సంవత్సరాల నుంచి ప్రజలకు సేవలు చేస్తున్నారన్నారు. గంగారాంకు కాకుండా కార్యకర్తలకు పరిచయం లేని వ్యక్తికి కాంగ్రెస్ టికెట్ ఇవ్వడం సరికాదన్నారు. నాయకులు మహేందర్‌రెడ్డి, మోహన్, మాధవరావు, విఠల్, వినయ్, సాయిలు పాల్గొన్నారు

మద్నూర్(జుక్కల్): జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ సౌదాగర్ గంగారామ్‌కే కేటాయించాలని పార్టీ మండల అధ్యక్షుడు వట్నాల్‌వార్ రమేశ్, పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం వారు ప్రెస్‌మీట్ నిర్వహించి మాట్లాడారు. ఇటీవల లక్ష్మీకాంతరావ్ అనే వ్యక్తి కాంగ్రెస్ టికెట్ ఆశిస్తూ నియోజకవర్గంలో పార్టీని నాశనం చేస్తున్నాడన్నారు. అలాంటి వ్యక్తికి హైకమాండ్ టికెట్ ఇవ్వొద్దని, గంగారామ్‌కే ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు గంగాధర్, విఠల్‌గురుజీ, రవి, నాగేశం, అనిల్ ఉన్నారు.

'గడపగడపకు కాంగ్రెస్' ప్రచారం



అక్కాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మాచారెడ్డి: మండలంలోని అక్కాపూర్‌లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గణేష్ నాయక్ ఆధ్వర్యంలో 'గడపగడపకు కాంగ్రెస్' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు. కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌ను ఓడించాలని కోరారు. నాయకులు నౌసిలాల్, రాజిరెడ్డి, శంకర్ నాయక్, అస్లామ్, రాజలింగం ఉన్నారు.

భిక్కనూరు: మండల కేంద్రంలోని పలు వీదుల్లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో 'గడపగడపకు కాంగ్రెస్' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకుడు ద్యాగల కిరన్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో ఆ పార్టీ నేతలు బాగుపడ్డారని, కాంగ్రెస్ హయాంలో ప్రజలందరూ బాగుంటారని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని ప్రజలను కోరారు. నాయకులు సుధాకర్, చిన్నస్వామి, సురేష్, స్వామి, రవీందర్, నాగరాజు పాల్గొన్నారు.

కామారెడ్డి టౌన్: పట్టణంలోని ఆయా వార్డుల్లో కాంగ్రెస్ నాయకులు జోరుగా ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటి పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు. నాయకులు కారంగుల అశోక్ రెడ్డి, పండ్ల రాజు, గోనే శ్రీను, గడుగుల శ్రీను ఉన్నారు.



భిక్కనూరులో..



కామారెడ్డి పట్టణంలో..

జిల్లాలో 'కేంద్ర ఉద్యోగుల' పర్యటన



తిమ్మక్‌పల్లి(కె) గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కామారెడ్డి రూరల్: మండలంలోని తిమ్మక్‌పల్లి(కె) గ్రామంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వ సచివాలయ ఉద్యోగుల (డాక్టర్ ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ ఐటీ ఏఎస్‌వో ట్రైనీ) బృందం సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఎలా అందుతున్నాయి, అందులోని లోటుపాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర వాటిపై వారు అధ్యయనం చేశారు. జిల్లాకు 40 మంది సభ్యులురాగా కామారెడ్డి మండలంలోని ఎనిమిది జీపీలను ఐదుగురు చొప్పున సందర్శించారు. కేంద్ర బృందం సభ్యుల్లో భగవంత్(హర్యానా), సంజీవ్ శరణ్(హర్యానా), దినేష్ కైన్(ఢీల్లీ), సుమిత్ సౌరవ్(బీహార్), నిఖిల్ కుమార్(బీహార్), పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్ రమేష్, అంగన్‌వాడి టీచర్లు ఉన్నారు.

నాగిరెడ్డిపేట మండలంలో..



గోలిలింగాల గ్రామంలో నర్సరీని పరిశీలిస్తున్న అధికారులు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని గోలిలింగాలలో మంగళవారం హరితహారం నర్సరీని కేంద్ర సచివాలయంలో అధికారులు సచిన్, వికాస్, షాదాబ్, హమిత్, సౌరబ్ పరిశీలించారు. నర్సరీకి సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి, అందులోని వివరాలను నమోదు చేసుకున్నారు. కార్యదర్శి మహేష్‌గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ లింగంగౌడ్ ఉన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

బాన్సువాడ రూరల్: రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రైతుబంధు సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి సూచించారు. బాన్సువాడలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం పట్టణ అధ్యక్షులు పాత బాలకృష్ణ అధ్యక్షతన సన్మాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డిని ఈసారి భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. నాయకులు కృష్ణారెడ్డి, పిట్ల శ్రీధర్, గురువినయ్, ఎజాస్, కొర్లపోతారెడ్డి, అబ్దుల్ వాహబ్, బాబా, ఇలియాజ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అంజిరెడ్డి

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కామారెడ్డి & ఎల్లారెడ్డి
96034 62494
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
యం.మధుసూధన్ (ACO) : 99510 27699
డి.యల్.ఎస్.గౌడ్ (ఎల్లారెడ్డి) : 95731 30288
కె.రాజు (కామారెడ్డి) : 99496 99861
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899